| | |
|---|---|
| **Date:** 16.1.2021 | **Publication:** Andhra Prabha |
| **Page no.:** 7 | **Edition:** Hyderabad |
| **Headline:** Reduce GST on insurance premium | |

# బీమా ప్రీమియంపై జీఎస్టీ తగ్గించాలి

## కేంద్ర బడ్జెట్‌పై బజాజ్ అలియాన్స్ జనరల్ ఇన్సూరెన్స్ ఎండీ, సీఈవో తపన్ సింఘాల్



**న్యూఢిల్లీ :** ఆర్థిక వ్యవస్థకు సన్నిహితంగా అనుసంధానం చేయబడిన ముఖ్యమైన సామాజిక భద్రతా ఉపకరణం బీమా. ఆర్థిక వ్యవస్థకు బీమా రంగం బడ్జెట్ 2021-22పై పలు ఆశలు పెట్టుకుంది. పరోక్ష పన్ను విషయంలో బీమా ప్రీమి యంపై జీఎస్టీ రేట్లను ప్రభుత్వం తగ్గించాల్సిన అవస రం ఉందని బజాజ్ అలియాన్స్ జనరల్ ఇన్సూరెన్స్ ఎండీ, సీఈవో తపన్ సింఘాల్ అన్నారు. భారత్‌లో తక్కువగా బీమా వైపు మొగ్గుచూపడం, అకస్మాత్తుగా మానవ లేదా ఆర్థిక నష్టాన్ని ఇలా ఏ విపత్తుకైనా ఆర్థిక మద్దతును అందజేయడం బీమా ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. ఇక వ్యక్తుల కు ప్రత్యక్ష పన్నుల రూపంలో ఇంటి బీమా ఎంచుకున్నవారికి పన్ను మినహాయింపును అందజేయాలని ఆశిస్తున్నట్లు తపన్ సింఘాల్ పేర్కొన్నారు. ఇప్పటికే ఉన్న పొదుపు ఆధారిత 80సీ పరిమితిని మించి విడిగా పరిమితిని పొందుపరచడం ద్వారా దీనిని నెరవేర్చ వచ్చునన్నారు. అదేవిధంగా ప్రజలను దురవస్థలకు గురిచేసే ప్రకృతి విపత్తులు పెరిగిపోతున్న నేపథ్యంలో ఈ మేరకు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఆర్థిక రంగం, సమాజానికి రెండింటికీ ఊహించని అపాయాలు ఎదురైనప్పుడు భద్రంగా ముందుకు కొనసాగడానికి ఈ చర్యల రూపంలో పరిశ్రమకు అవసరమయిన ఉత్తేజాన్ని నింపినట్లవుతుందన్నారు.